క్లుప్తంగా

ముగిసిన దసరా ఉత్సవాలు



శ్రీ వాసవి విశ్వరూప దర్శనంలో అమ్మవారు

వేంపల్లె : వేంపల్లెలోని శ్రీవాసవి కన్యకాపర మేశ్వరి దేవస్థానంలో దేవీశరన్నవరాత్రి దసరా ఉత్సవాలు ముగిశాయి. ఆలయంలో ఈ నెల 15వ తేదీ కలశస్థాపనతో మొదలై గురువారం శ్రీ వాసవి విశ్వరూప దర్శనంతో దసరా ఉత్స వాలు ముగిశాయి. బుధవారం రాత్రి అమ్మవారి పాన్పుసేవ నిర్వహించారు. శాశ్వత ఉభయదారులు పోలేపల్లె సుబ్బరాయుడు జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాయవరం సురేంద్ర, నాయకులు, ఆర్యవైశ్య యువజన సంఘం, వాసవి కళ్యాణ మండపం, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధి కల్పనే లక్ష్యం



శిక్షణ కోసం వచ్చిన వారితో న్యాక్ డైరెక్టర్ రాకేష్

పులివెందుల రూరల్ : నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే న్యాక్ ధ్యేయమని న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ రాకేష్, శానీ మేనేజర్ ప్రేమ్‌కుమార్, కిషోర్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీఎస్ఎస్ డీసీ వారి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహి స్తున్న 60 రోజుల ఉచిత శిక్షణను శుక్రవారం నుం చి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రోజుకు 4 గం టల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. జేసీబీ ఆపరేటర్, సర్వీసింగ్‌లో కూడా మెలకు వలను నేర్పించడం జరుగుతుందన్నారు. అం తర్జాతీయ స్థాయిలో శిక్షణ ఇవ్వడంతోపాటు ఎస్ ఎస్‌డీసీ ద్వారా సర్టిఫికెట్‌ను అందజేస్తామన్నారు. 18 నుంచి 30 ఏళ్ల వయసు గల వారు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 8వ తరగతి, 10వ తరగతి, ఐటీఐ, డిప్లమా, డిగ్రీ చది విన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అర్హు లైన వారు ఆధార్‌కార్డు, రేషన్ కార్డుతోపాటు 10వ తరగతికి సంబంధించిన సర్టిఫికెట్లతో న్యాక్ అకాడమిని సంప్రదించాలన్నారు. మరిన్ని వివరా లకు 9985142155, 9000517637లను సం ప్రదించాలని వివరించారు.


స్కాలర్‌షిప్‌ల పంపిణీ



విద్యార్థులతో కరస్పాండెంట్ సోమశేఖర్‌రెడ్డి

పులివెందుల టౌన్: పదో తరగతి పరీక్ష ఫలి తాల్లో అత్యధిక మార్కులు సాధించిన స్వామి వివేకానంద విద్యాసంస్థల విద్యార్థులకు పాఠ శాల యాజమాన్యం రూ.1.30 లక్షల స్కాల ర్‌షిప్‌ను ప్రకటించి పంపిణీ చేసింది. ఇందులో భాగంగా మొదటి స్థానంలో 590 మార్కులు సాధించిన సుప్రజకు రూ.50 వేలు, రెండవ స్థానంలో నిలిచిన ప్రసన్న లక్ష్మి, గీతికలకు రూ.25 వేలు, మూడవ స్థానంలో నిలిచిన అమృత, గురుజ్యోత్స్నలకు రూ.15 వేలను కర స్పాండెంట్ సోమశేఖర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠ శాల విద్యార్థులు పట్టణంలో ప్రముఖ స్థానాలు సాధించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సాయిచరణ్‌రెడ్డి, డీన్ వసీం, ప్రిన్సిపాల్స్ రమణారెడ్డి, గీత, గంగరాజు, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

ఏపీజీబీలో మెరుగైన సేవలు



కళాజాత నిర్వహిస్తున్న కళాకారులు

పులివెందుల టౌన్: ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు(ఏపీజీబీ)లో మెరుగైన సేవలు అంది స్తున్నట్లు ఆ బ్యాంక్ అధికారులు తెలిపారు. పట్టణ పరిధిలోని బ్రాహ్మణపల్లె గ్రామంలో గురువారం ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు వారి ఆధ్వర్యంలో కళాజాత ఏర్పాటు చేశారు. డిపాజిట్ల లావాదేవీలు, వివిధ రకాల రుణాలు తదితర అంశాలపై కళాకారులు గేయాలు ఆల పించడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో ఏపీజీబీ క్షేత్రస్థాయి అధికారులు శేఖర్, ఉమామహేశ్వరి, అసిస్టెం ట్ మేనేజర్ మాధవి, మెప్మా సీఓ నాయుడు, ఆర్పీ పుష్పా తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం



మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్

పులివెందుల టౌన్: బీజేపీ ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్ అన్నారు. గురువారం పట్టణంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమని విమర్శిం చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు వం గల శశిభూషణ్‌రెడ్డి, భానుప్రకాష్, మహేశ్వ రరెడ్డి, సుష్మా తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం.. 'ఆరోగ్య సురక్ష' పథకం

ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి





పెండ్లిమర్రి : కంటి వైద్య పరీక్షలపై వైద్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, చెన్నూరు : వైద్య సేవల కోసం వచ్చిన ప్రజలు

పెండ్లిమర్రి : పేదలకు వరం జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. మండల పరిధి మాచునూరు గ్రామ పంచాయ తీలోని చౌటపల్లె హైస్కూల్‌లో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు వైద్య సేవల కోసం ఇబ్బందులు పడకూడద ని, అందరికీ ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిం చాలని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. నడవలేనివారు, వృద్ధులు, వయసు మళ్లిన వారికి, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి వైద్య సదుపాయం అందించాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ప్రజల వద్దకే ప్రభుత్వం అన్న నినాదంతో ప్రజల వద్దకే వెళ్లి అక్కడే వైద్య సేవలు అందించడం జరుగుతోందని తెలియజేశారు. ఆరోగ్య సిబ్బంది, గృహ సారథులు, వలంటీర్లు, అందరూ సమన్వయంతో గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి అక్కడ ఎవరెవరికి ఏ సమస్యలు ఉన్నాయో గుర్తించి వారికి అక్కడే వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వారికి అన్ని పరీక్షలు నిర్వహించి ఉచి తంగా మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రా రెడ్డి, ఎంపీపీ వరలక్ష్మి, ఆగ్రో కార్పొరేషన్ డైరెక్టర్ చావలి శివ, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రా రెడ్డి, మండల బూత్ కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి, వైఎ స్సార్‌సీపీ నాయకులు సంతోష్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, రఘునాథ్‌రెడ్డి, తహసీల్దార్ ఉదయ భాస్కర్‌రాజు, ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి, వైద్యులు పాల్గొన్నారు.

అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం

పెండ్లిమర్రి : నందిమండలం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, సర్పంచ్ రామమోహన్‌రెడ్డి కుటుంబానికి పార్టీ అండగా ఉం టుందని, అధైర్య పడవద్దని ఎమ్మెల్యే పి.రవీంద్రనా థ్‌రెడ్డి భరోసా ఇచ్చారు. గురువారం రామమోహ న్‌రెడ్డి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామమోహన్ రెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెం దడం తమను తీవ్రంగా కలచి వేసిందని తెలిపారు. పార్టీకి కష్టపడి పని చేశారని, పార్టీ కూడా కుటుం బాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. ఏ అవసరం వచ్చినా తనకు ఫోన్ చేస్తే స్పందిస్తాన న్నారు. రామమోహన్‌రెడ్డి సతీమణి అనురాధ, కుమారుడు శ్రీహర్షరెడ్డి, కుమార్తె శ్రీలక్ష్మిలను ఓదా ర్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు సురేష్, మాధవిలత పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సదుపాయాలు

చెన్నూరు : ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని మండల స్పెషల్ ఆఫీసర్ సీహెచ్ వెంక టసుబ్బయ్య, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ అన్నారు. గురువారం కనపర్తి గ్రామంలో సర్పంచ్ నారాయ ణమ్మ, ఎంపీటీసీ రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు వైద్య శిబిరానికి వచ్చిన వారిని పలుకరించి సమస్య లను అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని విభాగాలకు సంబంధిం చిన డాక్టర్లను ఒకే చోటికి తీసుకురావడం జరిగిం దని, దీని ద్వారా ప్రతి ఒక్కరికి సులభంగా వైద్య సదుపాయం అందేలా చూడడం జరిగిందన్నారు. అలాగే ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను పరిశీలించారు. అంగన్వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో గర్భవతులకు సీమంతాలు ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో కంటి అద్దాలు పంపిణీ చేశారు. మరికొంత మందిని మెరుగైన చికిత్స కోసం ఆస్పత్రులకు పంపించారు. 400 మం దికి డాక్టర్ బి.చెన్నారెడ్డి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.



చెన్నూరు : వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

అలాగే మండల వ్యాప్తంగా 8 సచివాలయాల పరి ధిలో మొత్తం 3258 మందికి వైద్య సేవలు అందించ డంతోపాటు వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ ఎర్రసాని నిరంజన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు టీఎస్ చంద్రారెడ్డి, తహసీల్దార్ పఠాన్ అలీఖాన్, ఎం పీడీవో సుబ్రహ్మణ్యం శర్మ, వైద్యాధికారులు డాక్టర్ బి చెన్నారెడ్డి, డాక్టర్ వంశీకృష్ణ, వైద్య సిబ్బంది, అం గన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

ఎర్రగుంట్ల : మండల పరిధి చిర్రాజుపల్లె గ్రామం లోని సిమెంట్ రోడ్లు నిర్మాణ పనులను ఎమ్మెల్యే డాక్టరు ఎం.సుధీర్‌రెడ్డి గురువారం భూమిపూజ చేసి, ప్రారంభించారు. ఈ గ్రామంలోని పలు వీధు లలో సిమెంట్ రోడ్లు వేయడానికి నిధులు మం జూరు చేయించారు. ఆ మేరకు నిర్మాణ పనుల ప్రారంభానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పాల్గొన్నారు.



సీసీ రోడ్ల పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి

తహసీల్దార్‌పై ఫిర్యాదు

జమ్మలమడుగు: పెద్దముడియం మండలం కొం డసుంకేసుల, కల్వటాల గ్రామాలకు చెందిన రైతులను తహసీల్దార్ జ్యోతి ఇబ్బందులకు గురి చేస్తోందని రైతులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి ఆర్డీఓ జి.శ్రీనివాసులుకు ఫిర్యాదు చేశారు. గురువారం మధ్యాహ్నం ఆయన బాధిత రైతులతో కలిసి ఆర్డీఓతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం అసైన్డు భూములు ఇచ్చిందన్నారు. రైతుల పేరు మీద వన్‌బీ, అడంగల్, ఆన్‌లైన్‌లో నమోదై ఉన్నాయన్నారు. దీంతో రైతులు రైతు భరోసా కింద దరఖాస్తులు చేసుకోవటానికి ఆన్‌లై న్‌లో అప్‌లోడ్ తోపాటు తహసీల్దార్ డిజిటల్ సంత కంతో అప్రూవల్ చేయవలసి ఉందన్నారు. అయితే రైతులకు సంబంధించిన దరఖాస్తులను తహసీల్దార్ తిరస్కరించిందన్నారు. అలాగే సమస్యల పరి ష్కారం కోసం వెళ్లిన రైతులను తిప్పుకోవడమే తప్ప పనులు చేయడం లేదని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో కొండసుంకేసుల భాస్కర్‌రెడ్డి, హనుమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పులివెందుల టౌన్ : పేద ప్రజల సంక్షేమమే వైఎస్ ఆర్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం స్థానిక పెద్దకొండప్ప కాలనీ సచివాలయ పరిధిలోని శేషారెడ్డి స్కూల్, పెద్దకొండప్ప కాలనీ, రిషీ స్కూల్, బ్రాహ్మణపల్లె రోడ్డు తదితర ప్రాంతాల్లో గడపగ డపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జగనన్న ప్రభుత్వంలో జరి గిన మేలును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఇం కా ఏవైనా సమస్యలుంటే తెలియజేయాలని కోరారు. మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్న వస్తే అన్ని వర్గాల ప్రజలకు మరిన్ని పథకాలు అందిస్తార న్నారు.



సంక్షేమ పథకాలు వివరిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి

జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం పరిశీలన

పట్టణంలోని నగరిగుట్ట అర్బన్ హెల్త్ సెంటర్‌లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలన్నారు. ఈ వైద్య శిబిరంలో 404 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, కమిషనర్ నరసింహారెడ్డి, వైస్ చైర్మన్ హఫీజ్, రాష్ట్ర పౌరస రఫరాల సంస్థ డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డి, శానిటరి ఇన్‌స్పెక్టర్ మురళీధర్, కౌన్సిలర్‌లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, బూత్ కమిటీ సభ్యులు, వైద్యులు, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, ఐసీ డీఎస్ సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, మెప్మా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జూదరుల అరెస్ట్

వేంపల్లె : రామిరెడ్డిపల్లె గ్రామంలో గురువారం జూదం ఆడుతున్న వారిపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 11 మందిని అరెస్టు చేసినట్లు సీఐ చాంద్‌బాషా తెలిపారు. వారి వద్ద నుంచి రూ.21,300 స్వాధీనం చేసు కుని, కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. దాడుల్లో ఎస్సై తిరుపాల్ నాయక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు సచివాలయం ప్రారంభం

సింహాద్రిపురం: మండలంలోని కసునూరు గ్రామంలో నూతన సచివాలయం, వైఎస్సార్ క్లినిక్ భవనాలను శుక్రవారం ఉదయం 6 గం టలకు కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ప్రారం భించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్య క్షుడు శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. కావున మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సైబర్ భద్రతపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధ్యాపకులు

వేంపల్లె: స్థానిక వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైబర్ భద్రత (సెక్యూరిటీ)పై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ కం ప్యూటర్ సైన్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ యోగాం జనేయులు తెలిపారు. కంప్యూటర్స్ విభాగం అధిపతి కిరణ్మయి, కోఆర్డినేటర్ షేక్ షఫీవుద్దీన్ విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. అనంతరం ఫీడ్‌బ్యాక్ నిర్వహించి పాసైన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ విధంగా ఆన్‌లైన్‌లో తర్ఫీదు పొందిన విద్యార్థులు సమాజం పట్ల బాధ్యత వహించి సైబర్ రంగంలో కొనసాగుతున్న అనేక అవక తవకలను ప్రజలకు తెలియజెప్పాలని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సి పల్ నాగేంద్ర, అధ్యాపకులు అరవింద్ తదిత రులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

వీరపునాయునిపల్లె: కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి శుక్రవారం వీరపునాయుని పల్లె మండలంలో పర్యటించనున్నట్లు మం డల అధ్యక్షుడు కల్లూరు రఘునాథరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. మండలంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న సర్వరాయ సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి లీకేజి, రివిట్‌మెంటు పనులను ఉదయం 9గంటలకు ఎమ్మెల్యే పునఃప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్య కర్తలు పాల్గొనాలని కోరారు.

రైతులకు సబ్సిడీ ద్వారా పీవీసీ పైపులు

పులివెందుల రూరల్ : పులివెందుల ప్రాంతంలోని రైతులకు పాడా ద్వారా సబ్సిడీ పైపులు ఇవ్వడం జరుగుతుందని సహాయ వ్యవసాయ సంచాలకులు నాగేశ్వరరావు అన్నారు. గురువారం పులివెందుల డివిజన్ పరిధిలోని పులివెందుల, వేంపల్లె, వేముల, చక్రాయపేట, లింగాల, సింహాద్రిపురం, తొండూరు మండలాల వ్యవసాయ అధికారులు, ఆర్‌బీకే ఇన్ చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఆర్‌బీకే పరిధిలో గ్రామ సభలు నిర్వహించి రైతులు పాల్గొనే విధంగా అవ గాహన కల్పించాలన్నారు. రైతుల నుంచి ఏవైనా అభ్యంతరాలుంటే వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రూ.10 వేల సబ్సిడీతో పీవీసీ పైపులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒక రైతుకు ఒక హెక్టారు వరకు సబ్సిడీ ఇస్తామన్నారు. కావాల్సిన రైతులు దరఖాస్తుతోపాటు పాసుపుస్తకం , ఆధార్, బ్యాంకు పుస్తకం జిరాక్స్, కొత్తగా తీసిన 1బి, బోరు మోటారు కోసం కొత్తగా కట్టిన కరెంటు బిల్లు, కులధ్రువీకరణ పత్రం, పాస్‌పోర్ట్ సైజు ఫొటోలతో అప్లికేషన్ పూర్తి చేసిన తర్వాత డీడీతో సహా నాలుగు జిరాక్స్‌లు తీసుకుని 31వ తేదీలోపు ఇవ్వాలన్నారు.



మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు

వేంపల్లె : రైతులకు పులివెందుల అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో సబ్సిడీ ద్వారా పీవీసీ పైపులు ఇవ్వనున్నట్లు వేంపల్లె మండల వ్యవసాయ అధికారి రాజేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. అందుకు సంబంధించి కావాల్సిన రైతులు సుజల పైప్స్ ప్రైవేట్ లిమిటెడ్, నంద్యాల పేరిట డీడీ తీసి మండల వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

లింగాల : రెండు ఇంచుల 45 పైపులకు రూ.10 వేలు సబ్సిడీ పోను రైతులు రూ.10250 డీడీ కట్టాల్సి ఉందని ఏఓ రమేష్ తెలిపారు. రెండున్నర ఇంచుల 30 పైపులకు రూ.10400లు.. 3 ఇంచుల 25 పైపులకు రూ.11 వేలు, 4 ఇంచుల 20 పైపులకు రూ.12,560లు చెల్లించాలని పేర్కొన్నారు.

పంట నమోదు జాబితా ప్రదర్శన

కమలాపురం : మండలంలో ఖరీఫ్ సీజన్‌లో చేపట్టిన ఈ–క్రాప్ బుకింగ్ జాబి తాలను అన్ని ఆర్‌బీకేలలో ప్రదర్శించామని ఏడీఏ నరసింహారెడ్డి తెలిపారు. గురువారం స్థానిక 4వ వార్డు ఆర్‌బీకేలో ఆయన ఈ పంట అర్హుల జాబితాను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని అన్ని ఆర్‌బీకే లలో ఖరీఫ్ సీజన్‌లో చేపట్టిన ఈ–క్రాప్ బుకింగ్‌కు సంబంధించిన జాబితా లను సామాజిక తనిఖీ నిమిత్తం ప్రదర్శన నిర్వహించామన్నారు. పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు.. తమ వివరాలను జాబితాలో సరి చూసుకో వాలన్నారు. రైతుల పేర్లు, సర్వే నంబర్, విస్తీర్ణం, పంట సాగు పద్ధతి తదితర వివరాలను సరి చూసుకోవాలన్నారు. నమోదులో ఎక్కడైనా పొరపాట్లు జరిగి ఉంటే ఈ నెల 29వ తేదీలోపు రాత పూర్వకంగా సంబంధిత ఆర్‌బీకే లలో ఫిర్యాదు చేయాలన్నారు. ఆ ఫిర్యాదులను పరిష్కరించి నవంబర్ 1వ తేదీన అర్హులైన రైతుల ఫైనల్ లిస్టును విడుదల చేస్తామన్నారు. అలాగే ఏఓ సరస్వతి కమలాపురం 3వ వార్డు ఆర్‌బీకే, చదిపిరాళ్ల, గంగవరం ఆర్‌బీ కేలలో ఈ–క్రాప్ బుకింగ్ పూర్తి అయిన రైతుల జాబితాను ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ మండలంలో ఈకేవైసీ 99.24 శాతం పం ట నమోదు పూర్తి అయిందన్నారు. 2280.17 ఎకరాల విస్తీర్ణంలో వివిధ రకాల పంటలు సాగు అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ దస్తగిరి, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

నేటి నుంచి గ్రామసభలు

పెద్దముడియం : మండలంలో పంట నమోదుపై శుక్రవారం, శనివారం రోజున రైతు భరోసా కేంద్రాలలో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి అరుణ తెలిపారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో సాగైన వివిధ పం టల నమోదుకు సంబంధించి రైతుల తుది జాబితా రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శించి గ్రామ సభలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. శుక్రవారం పెద్దముడియం, పాలూరు, జంగాలపల్లె, ఉలవపల్లె, పెద్దపసుపుల, గుండ్ల కుంట, చిన్నముడియం, శనివారం కొండసుంకేసుల, సుద్దపల్లె, నెమళ్లదిన్నె, భీమగుండం రైతు భరోసా కేంద్రాలలో గ్రామ సభలు జరుగునని పేర్కొన్నారు. రైతులు సాగు చేసిన పంటలు, సర్వే నెంబరు పరిశీలించి ఏవైనా సందేహాలంటే నివృత్తి చేసుకోవాలని వివరించారు.

మేరీ మట్టి.. మేరా దేశ్‌కు విద్యార్థుల ఎంపిక

వైవీయూ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'మేరీ మట్టి.. మేరా దేశ్' కార్యక్రమానికి కడప ప్రభుత్వ పురుషుల కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వాలం టీర్లు చరణ్‌తేజ, శ్రీధర్, సంతోష్ ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.జి.రవీం ద్రనాథ్ తెలిపారు.ఢిల్లీలో నిర్వహించే అమృత్ కలశ యాత్రలో పాల్గొన్నారన్నారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా జాతి సమైక్యత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. నెహ్రూ యువ కేంద్రం కో ఆర్డినేటర్ మణికం ఠ మాట్లాడుతూ ఢిల్లీలో నిర్వహించే అమృత కలశయాత్రలో జిల్లాకు చెందిన పలువురు యువకులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.ఎం.రమేష్, డా.వై.సావిత్రి, శివరామకృష్ణ, డా.ఎ.నాగరాజు, అధ్యాపకులు డా.పి.రవిశేఖర్, బయపురెడ్డి, మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం

జమ్మలమడుగు : స్థానిక మండల పరిషత్ కార్యా లయంలో 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం నిర్వ హిస్తున్నట్లు ఎంపీడీఓ రాఘవ గురువారం ఒక ప్రక టనలో పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 9 గంట లకు జిల్లా కలెక్టర్ విజయరామరాజు ఆధ్వర్యంలో జిల్లా అధికారులందరూ హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదును తీసుకుని పరిష్కరించడం జరుగుతుం దన్నారు. కాబట్టి ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వి నియోగం చేసుకోవాలని కోరారు.

బీటెక్ రవి వాస్తవాలు తెలుసుకో


వైఎస్సార్‌సీపీ నాయకులు

లింగాల : బీటెక్ రవి వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని వెలిదండ్ల సర్పంచ్ మల్లికార్జునరెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు సూచించారు. లింగాల డీప్‌కట్ కెనాల్‌లో జరుగు తున్న పనులను వారు గురువారం పరిశీలించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖ రరెడ్డి హయాంలో ప్రాజెక్టులు నిర్మించి, కాలువలు తవ్వారని, ఎత్తిపోతల పథకాలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఆయన మరణానంతరం ఏర్పడిన ప్రభుత్వాలు 9 ఏళ్లు గడిచినా చిత్రావతికి నీరు వదలలేదన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే గండికోట ప్రాజెక్టుకు, అక్కడి నుంచి చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు, పైడి పాలెం ప్రాజెక్టుకు పూర్తి స్థాయిలో ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని నింపారని తెలిపారు. ఆ తర్వాత పీబీసీ కెనాల్, లింగాల కుడికాలువ పైనున్న ఎత్తిపోతల పథకాల ద్వారా ఆయా చెరు వులకు నీటిని విడుదల చేశారని చెప్పారు. ప్రస్తుతం లిం గాలలో రెండు ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేసి లింగాల కొత్త, పాత చెరువులను నీటితో నింపారన్నారు. అటు మురా రిచింతలలో చెరువు నిర్మించి ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని నింపారన్నారు. మండలంలోని ఎత్తిపోతల పథకాలు ఉన్న అన్ని చెరువులకు నీరు నింపడం వల్ల భూగర్భజలాలు పెం పొందాయన్నారు. గత మాసంలో అధిక వర్షాలు కురవడం వల్ల గట్లు తెగి కాలువలు పూడిపోయాయన్నారు. డీప్ కట్ కెనాల్ కట్ అండ్ కవర్ పనులను గత టీడీపీ ప్రభుత్వం అరకొ రగా చేపట్టి నిలిపి వేయడంతో.. ప్రస్తుతం పూర్తి చేస్తున్నందు వల్ల కొద్దిరోజుల పాటు కాలువలకు నీరు వదలడం ఆపివేసి నట్లు పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కాలువలకు నీరు విడుదల చేయలేదన్నారు. ఈ వాస్తవాలను తెలుసుకుని టీడీపీ నాయకులు మాట్లాడితే బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమం లో లింగాల సింగిల్‌విండో అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ నాగేంద్రనాథ్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహామండలి కమిటీ చైర్మన్ రమేష్ రెడ్డి, కడప పార్లమెంటరీ కన్వీనర్ జగన్‌మోహన్‌రెడ్డి, బోనాల నిరంజన్‌రెడ్డి, లింగాల జుల్‌బాకర్ తదితరులు పాల్గొన్నారు.



లింగాల డీప్‌కట్ కెనాల్‌లో పనులు పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

నీచ రాజకీయాలు మానుకో



శ్రీకాంత్‌రెడ్డి

పులివెందుల : పులివెందుల తెలుగు దేశం పార్టీ నాయకుడు మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి నీచరాజకీయాలు మానుకో వాలని సింహాద్రిపురం మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానికంగా ఆయన మాట్లాడుతూ సాగునీరు సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని బీటెక్ రవి చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గత వారం రోజుల నుంచి వివిధ డిస్ట్రిబ్యూటరీల కింద ఉన్న కాలువలలో రైతులకు నీరు సరఫరా చేసేందుకు అధికారులు పూడికతీత పనులు చేప ట్టడం జరిగిందన్నారు. గురువారం రోజు కూడా పూడికతీత పనులు అయిపోయిన వెంటనే కాలువల ద్వారా రైతులకు నీటిని వదలడం జరిగిందన్నారు. అయితే బీటెక్ రవి దీనిని కూడా రాజ కీయం చేయడానికి వాడుకోవడం నీచమైన చర్య అన్నారు. రైతుల పట్ల చిత్తశుద్ధి ఉన్న ప్రభుత్వం ఎవరిదో పులివెందుల ప్రాంత రైతులకే కాక రాష్ట్ర ప్రజలకు కూడా తెలుసన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్సీగా ఉన్న బీటెక్ రవి ఏరోజైనా రైతుల గురించి కానీ, సాగునీటి గురించి కానీ ఆలోచించారా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిలకు రైతుల పట్ల చిత్త శుద్ధి ఉంది కాబట్టే గండికోటలో 26 టీఎంసీలు, చిత్రావతిలో 10 టీఎంసీలు, పైడిపాళెంలో 6 టీఎంసీలు నీటిని నిల్వ ఉంచడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.